# పరమగీతము 8వ అధ్యాయము

నా తల్లియొద్ద స్తన్యపానము చేసిన యొక సహోదరునివలె నీవు నా యెడలనుండిన నెంతమేలు!
అప్పుడు నేను బయట నీకు ఎదురై ముద్దులిడుదును. ఎవరును నన్ను నిందింపరు
2 నేను నీకు మార్గదర్శినౌదును. నా తల్లియింట చేర్చుదును. నీవు నాకు ఉపదేశము చెప్పుదువు
సంభార సమ్మిళిత ద్రాక్షారసమును, నా దాడిమఫలరసమును నేను నీకిత్తును
3 అతని యెడమచెయ్యి నా తలక్రిందనున్నది. అతని కుడిచెయ్యి నన్ను కౌగిలించుచున్నది
4 యెరూషలేము కుమార్తెలారా, లేచుటకు ప్రేమకు ఇచ్ఛపుట్టువరకు
లేపకయు కలతపరచకయు నుందుమని నేను మీచేత ప్రమాణము చేయించుకొందును.
5 తన ప్రియునిమీద ఆనుకొని, అరణ్యమార్గమున వచ్చునది ఎవతె? జల్దరువృక్షముక్రింద నేను నిన్ను
లేపితిని. అచ్చట నీ తల్లికి నీవలన ప్రసవవేదన కలిగెను. నిన్ను కనిన తల్లి యచ్చటనే ప్రసవవేదన పడెను
6 ప్రేమ మరణమంత బలవంతమైనది. ఈర్ష్య పాతాళమంత కఠోరమైనది. దాని జ్వాలలు అగ్నిజ్వాలా
సమములు. అది యెహోవా పుట్టించు జ్వాల. నీ హృదయముమీద నన్ను నామాక్షరముగా ఉంచుము
నీ భుజమునకు నామాక్షరముగా నన్నుంచుము
7 అగాధసముద్ర జలము ప్రేమను ఆర్పజాలదు. నదీప్రవాహములు దాని ముంచివేయజాలవు
ప్రేమకై యొకడు తన స్వాస్థ్యమంత ఇచ్చినను, తిరస్కారముతో అతడు త్రోసివేయబడును
8 మాకొక చిన్న చెల్లెలు కలదు. దానికి ఇంకను వయస్సు రాలేదు. వివాహకాలము వచ్చినప్పుడు
మేము దానివిషయమై యేమి చేయుదుము?
9 అది ప్రాకారమువంటిదాయెనా? మేము దానిపైన వెండి గోపురమొకటి కట్టుదుము
అది కవాటమువంటిదాయెనా? దేవదారు మ్రానుతో దానికి అడ్డులను కట్టుదుము
10 నేను ప్రాకారమువంటిదాననైతిని. నా కుచములు దుర్గములాయెను
అందువలన అతనిదృష్టికి నేను క్షేమము నొందదగినదాననైతిని
11 బయలు హామోనునందు సొలొమోను కొక ద్రాక్షావనము కలదు
అతడు దానిని కాపులకిచ్చెను. దాని ఫలములకు వచ్చుబడిగా ఒక్కొక్కడు వేయి రూపాయిలు తేవలెను
12 నా ద్రాక్షావనము నా వశమున ఉన్నది. సొలొమోనూ, ఆ వేయి రూపాయిలు నీకే చెల్లును
దానిని కాపుచేయువారికి రెండువందలు వచ్చును
13 ఉద్యానవనములలో పెంచబడినదానా, నీ చెలికత్తెలు నీ స్వరము వినగోరుదురు
నన్నును దాని విననిమ్ము
14 నా ప్రియుడా, త్వరపడుము. లఘువైన యిఱ్ఱివలె ఉండుము
గంధవర్గవృక్ష పర్వతములమీద గంతులువేయు లేడిపిల్లవలె ఉండుము.

# Song of Solomon 8

1 O that thou wert as my brother, that sucked the breasts of my mother! when I should find thee
without, I would kiss thee; yea, I should not be despised.

2 I would lead thee, and bring thee into my mother's house, who would instruct me: I would cause
thee to drink of spiced wine of the juice of my pomegranate.

3 His left hand should be under my head, and his right hand should embrace me.

4 I charge you, O daughters of Jerusalem, that ye stir not up, nor awake my love, until he please.

5 Who is this that cometh up from the wilderness, leaning upon her beloved? I raised thee up under
the apple tree: there thy mother brought thee forth: there she brought thee forth that bare thee.

6 Set me as a seal upon thine heart, as a seal upon thine arm: for love is strong as death; jealousy is
cruel as the grave: the coals thereof are coals of fire, which hath a most vehement flame.

7 Many waters cannot quench love, neither can the floods drown it: if a man would give all the
substance of his house for love, it would utterly be contemned.

8 We have a little sister, and she hath no breasts: what shall we do for our sister in the day when she
shall be spoken for?

9 If she be a wall, we will build upon her a palace of silver: and if she be a door, we will inclose her
with boards of cedar.

10 I am a wall, and my breasts like towers: then was I in his eyes as one that found favour.

11 Solomon had a vineyard at Baalhamon; he let out the vineyard unto keepers; every one for the fruit
thereof was to bring a thousand pieces of silver.

12 My vineyard, which is mine, is before me: thou, O Solomon, must have a thousand, and those that
keep the fruit thereof two hundred.

13 Thou that dwellest in the gardens, the companions hearken to thy voice: cause me to hear it.

14 Make haste, my beloved, and be thou like to a roe or to a young hart upon the mountains of spices.